## రాయపర్తిలో కూరగాయల వాహనం బోల్తా .. తప్పిన ప్రమాదం

రాయపర్తి, అక్టోబర్ 20 : మండల కేంద్రంలోని వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై బస్టాండ్ సెంటర్‌లో వేగంతో తెల్లవారుజామున వరంగల్ నుంచి తొర్రూరు వైపునకు వెళ్తున్న టాటా ఏసీ (గూడ్స్) వాహనం అదుపు తప్పి ప్రక్కనే ఉన్న ఇంటిని ఢీ కొని బోల్తా కొట్టినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో గూడ్స్ వాహనం పాక్షికంగా ధ్వంసం కాగా, వాహనంలో ప్రయాణిస్తున్న ఐదుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలైనట్లు చెప్పారు. కాగా , వరంగల్ కూరగాయల మార్కెట్ నుంచి భారీ లోడ్‌తో కూరగాయలు వస్తుండడంతో కూరగాయలన్నీ రోడ్డుపాలైనట్లు వివరించారు.


బోల్తా పడిన కూరగాయల వాహనం

### ప్రమాదవశాత్తు ఒకరి మృతి

చెన్నారావుపేట,అక్టోబర్ 20 : ప్రమాదవశాత్తు ఒకరు మృతి చెందిన ఘటన చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామానికి చెందిన విద్యాసాగర్ (50) చెన్నారావుపేట మండలంలోని మేస్త్రీ వద్ద తాపీ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం జల్లి గ్రామానికి చెందిన బాబు పాషా ఇంటి వద్ద నిర్మాణ పనులు చేస్తున్న క్రమంలో ప్రమాదవ శాత్తు గొడపై నుంచి జారి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి సోదరుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.


విద్యాసాగర్ (ఫైల్)

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

కావలెను
★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్ : 7995675525
NTW-315286

HMDA అప్రూవ్డ్ ప్లాటు
★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

PLOT FOR SALE
★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers.
Ph: 9666912111, 7995005999.
NT-318030

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# సస్యరక్షణ చర్యలతో.. అధిక దిగుబడి పొందవచ్చు

**ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు**

దుగ్గొండి, అక్టోబర్ 20 : రైతులు ఆర్థికాభివృద్ధిని సాధించాలంటే సాగు చేసిన పంటల్లో సస్యరక్షణ చర్యలు తీసుకుంటనే అదిక దిగుబడిని పొందవచ్చని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు వీరన్న, శ్రావణ్‌కుమార్ సతీశ్‌చంద్ర, అశ్విని రైతులకు సూచించారు. శుక్రవారం దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న మిరపపంట, పత్తి పంటలతో పాటు శివాజీనగర్, పొనకల్ గ్రామంల్లో వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులకు పంట సాగులో తీసుకోవాల్సిన సూచనలు, సలహాలు అందజేశారు. మిర్చి తోటలో ఎండు తెగులును నివారించేందుకు కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను నీటికి కలిపి చెట్టు మొదలు చట్టూ వేరు వ్యవస్థ బాగా తడిసేలా పోయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు, మండల ఉద్యావన అధికారిణి జ్యోతి పాటు యాన గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


నాచినపల్లిలో మిరప పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు

# ముమ్మరంగా వాహనాల తనిఖీ

**లక్ష నగదు పట్టివేత**

వర్ధన్నపేట, అక్టోబర్ 20 : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీసులు, ఎన్నికల అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం ఎస్ఐ ప్రవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పలు వాహనాలను తనిఖీ చేశారు. ట్రక్కు వాహనదారుడు ఎలాంటి ఆధారాలు లేకుండా రూ. లక్ష నగదును తీసుకెళ్తుండడంతో తనిఖీలో పట్టుకున్నారు. నగదుకు సంబంధించిన వివరాలను వాహదారుడు చెప్పకపోవడంతో నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. జాతీయ రహదారిపై నిత్యం ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి తనిఖీలు చేస్తున్నామన్నారు. ఎవరైనా రైతులు, వ్యాపారులు ఎలాంటి ఆధారాలు లేకుండా నగదును తీసుకెళ్లవద్దని సూచించారు. ఆధారాలు లేకుండా నగదును తీసుకెళ్లినట్లయితే పట్టుకొని ఎన్నికల అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించకుండా ప్రవర్తించాలని సూచించారు. ఆయన వెంట పోలీసులు, ఇతర అధికారులు ఉన్నారు.


నగదును స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

### మద్యం బాటిళ్లు పట్టివేత

పర్వతగిరి : మండలంలోని మూడెత్తుల తండాలో భూక్యా రవి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను శుక్రవారం సీజ్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ పులి రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా మద్యం బాటిళ్లు రూ. 16930 విలువైనవి రవి ఇంట్లో నిల్వ చేసి ఉంచగా, దాడులు చేసి, వాటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తదుపరి చర్యల కోసం నిందితుడు రవిని, మద్యం బాటిళ్లను పర్వతగిరి పోలీసులకు అప్పగించినట్లు చెప్పారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ వీలవన్, పర్వతగిరి పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ఆత్మకూరు, అక్టోబర్ 20 : మండలంలోని పలు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వివిధ రూపాల్లో అమ్మవార్లు దర్శనమిస్తున్నారు. శుక్రవారం మండలంలోని గూడెప్పాడ్ గ్రామంలో విఘేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో సరస్వతి పూజ, మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదానాన్ని ఎస్సై రాజేశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి, విఘేశ్వర భజన మండలి సభ్యులు ఓం ప్రకాశ్‌రెడ్డి, సముద్రాల భిక్షపతి, వివేక్, సాయితేజ, కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న ఎస్సై రాజేశ్‌రెడ్డి

# వరంగల్ రైల్వేస్టేషన్‌లో గంజాయి స్వాధీనం

ఖిలావరంగల్, అక్టోబర్ 20 : గంజాయిని రవా ణా చేస్తున్న ఓ వ్యక్తిని వరంగల్ ఎక్సైజ్ పోలీసులు, స్టేట్ టాస్క్‌ఫోర్స్ బృందం అదుపులోకి తీసుకొని గంజాయి స్వాధీనం చేసుకున్న సంఘటన శుక్రవారం వరంగల్ రైల్వేస్టేషన్‌లో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ ఎక్సైజ్ సీఐ బీ చంద్రమోహన్ తెలిపిన కథనం ప్రకారం.. వరంగల్ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో స్టేట్ టాస్క్‌ఫోర్స్ బృందంతో కలిసి తనిఖీ చేశారు. ఈ తనిఖీలో బీహార్ రాష్ట్రానికి చెందిన అబ్దుల్ సమద్ అనుమానాస్పదంగా కనిపించడంతో అతడి వద్ద ఉన్న బ్యాగ్‌లను పరిశీలించగా, అందులో ఏడు కిలోల గంజాయి లభించింది. వెంటనే గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితుడి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.


గంజాయిని రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చూపుతున్న సీఐ

### చోరీ చేసిన నిందితుడికి 8 నెలల జైలు

చెన్నారావుపేట, అక్టోబర్ 20 : మండలంలో వరుసగా రెండు దొంగతనాలు చేసిన నిందితుడికి 8 నెలల జైలు శిక్ష విధించినట్లు చెన్నారావుపేట పోలీసులు శుక్రవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లింగగిరి గ్రామంలో మల్లం వేణు, గుగులోత్ సునీత ఇండ్లలో వరుస దొంగతనాలు చేసిన దుర్గాల ధర్మరాజుకు నర్సంపేట జూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ 8 నెలల జైలు శిక్ష విధించారు. ఈ కేసులో బాధితుల తరుపున సాక్ష్యులను కోర్టు కానిస్టేబుల్ స్వామి నాయక్ ప్రవేశపెట్టగా పీపీ రుదిర వాదించారు. చోరీ కేసులో నింధితుడికి శిక్ష పడేలా విధులు నిర్వర్తించిన చెన్నారావుపేట ఎస్సై తోట మహేందర్, పోలీసులను నర్సంపేట ఏసీపీ, నెక్కొండ సీఐ హతిరాం అభినందించారు.

### రెండు బైకులు ఢీ .. ఒకరి తీవ్రగాయాలు

హసన్‌పర్తి, అక్టోబర్ 20 : రెండు బైకులు ఢీకొన్న ఘటన ఎస్సార్‌యూలో జరిగింది. సీఐ తుమ్మ గోపి తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సార్‌యూకు చెందిన హర్ధిక్ (సీఎస్సీ), సాయి దీపక్ (సీఎస్సీ) తృతీయ సంవత్సవం చదువుతున్నారు. వారు కళాశాల నుంచి బైకుపై బయటకు వెళ్తున్న క్రమంలో ఎదురుగా ఇతర కళాశాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు ఒకే బైకుపై వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు రెండు బైకులు ఢీకొన్నాయి. ఈ ఘటనలో హర్ధిక్‌కు తీవ్ర గాయాలు కాగా, మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. వారిని ఓ ప్రవేట్ దవాఖానకు తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటన స్థలాన్ని కాజీపేట ఏసీపీ డెవిడ్‌రాజ్ సందర్శించారు. గాయపడ్డ వారిలో హర్ధిక్ పరిస్థితి విషమంగా ఉందని సీఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### 'టీచర్లకు మినహాయింపు ఇవ్వాలి'

ఖిలావరండల్, అక్టోబర్ 20: ప్రత్యేక అవసరాలు, పరిస్థితులు కలిగిన ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని పీఆర్టీయూ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం వారు కలెక్టర్ పీ ప్రావీణ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. గర్భిణులు, ఫీడింగ్ మదర్స్, గుండె శస్త్రచికిత్సతోపాటు దివ్యాంగులైన ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి మినహాచించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు.